

# నల్లపిల్ల

మల్లెప్రియ 'నాగరాజు'

"ఒరేయ్ శేఖర్, ఇకనైనా నీ భార్యను కాపురానికి తీసుకురారా. పెదమనిషై అయిదేళ్ళయింది. ఎన్నాళ్లని పుట్టింట్లో పడుంటుంది? నామాట వినరా."

"అన్నయ్యా, ఈ విషయంలో మీరు జోక్యం కల్పించుకోవద్దు. చిన్నప్పుడు జరిగిన పెళ్ళి పెళ్ళేకాదు. ఆ నల్లమొద్దును నేను ఎట్టిపరిస్థితుల్లోనూ కాపురానికి తీసుకురాను."

"సంఘమనేది ఒకటుందిరా శేఖర్ దానికి మనం భయపడక తప్పదు."

"సంఘమంటే ఎవరు? మీరూ నేనూను. ఎవరి దగ్గర ధనముంటే వాడే సంఘానికి పెద్ద. నేను తలుచుకుంటే మీ కులాన్ని భ్రష్టం చెయ్యగలను. మీరు తలుచుకుంటే నన్ను కులంలోంచి వెలివెయ్యగలన్నను. ఈ

ధనవంతుల సంఘానికి భయపడే అవసరమేమీ లేదు."

"అయితే అగ్నిసాక్షిగా చేసుకున్న పెళ్ళిని కాదంటావురా?"

"అగ్నిసాక్షి కంటే మనస్సాక్షి గొప్పదన్నయ్యా! సత్యమని తోచిన దానినే ఆచరణలో పెట్టాలి. తల్లి ఏడ్చినా, తండ్రి నిట్టూర్చినా లెక్కచేయ నవసరం లేదు ఈ దౌర్బల్యాలన్నింటిని అతిక్రమించకపోతే మనం వెలుగు చూడలేము."

"శేఖర్. సూటిగా చెప్పు. నీ భార్య సీతలో ఉన్న లోపమేమిటి?"

"నల్లపిల్లగా పుట్టటమే దాని లోపం. దానిని కనటమే ఆ తల్లితండ్రుల లోపం చిన్నప్పుడే దానిని నాకిచ్చి పెళ్ళిచేయటమే మీ లోపం"

"బి. ఏ. చదివినా నీ లోకజ్ఞానం ఇంతేనా తమ్ముడూ? రంగులో ఏముందిరా? గుణం కావాలి గాని. ఎర్రగా బుర్రగా ఉండే స్త్రీలలో ఎందరు గుణహీనులు లేరు? తలాంటి గుణహీనులతో ఎందరు భర్తలు బాధపడుటలేదు. సీత రత్నం లాంటిదిరా. అయినా నలుపు నలుపని అఘోరిస్తున్నావు; నీవు రోజూ పదిసార్లు తాగే కాఫీ నలుపే గదురా? అద్దంముందు కూర్చుని షోకుగా దువ్వుకునే నీ జుట్టు నలుపేకదురా? ఆఖరుకు పురాణాలు వ్రాసిన వారుకూడా రాముడిని. కృష్ణుడిని నలుపవే వ్రాశారు గదురా?"

"అందుకని ఆ నల్లమొద్దును తీసుకు రావాలా? అంత మోజుగా వుంటే నల్లటి ఆ శ్రీకృష్ణుడినో తిరిగి చేసుకోమను విడాకులు ఇస్తాను."

ప్రతి మానవుడిలోనూ, ప్రతి ఇంట్లోనూ ఏదో ఒక దోషం, ఏదో ఒక కళంకం వుంటూనే ఉంటుంది. మానవుడు తన దీర్ఘ జీవితంలో ఎంతో దూర ప్రయాణం చెయ్యవలసి ఉంటుంది. ఆ మహా మార్గంలో ఒకచోట బురద, మరొకచోట మెట్ట, మరొకచోట పల్లం తగులుతూనే ఉంటుంది. ప్రతివారికీ ఎక్కడో ఒకచోట కాలుజారుతూనే ఉంటుంది కాని వారు తాము కాలుజారి పడిపోయామని చెప్పరు. ఇతరులు పడిపోయిన సంగతి చాటుతారు. తమ దోషాల్ని, అపవాదుల్ని కప్పిపుచ్చుకోవటానికి పరులదోషాలని డప్పు వేసి మోగిస్తారు. శేఖర్ స్థితి సరిగ్గా అదే. తన ఆఫీసులో పనిచేసే ఎర్రటి టైపిస్టుతో అతడికి స్నేహం కలిగింది. నల్లటి భార్యను కాపురానికి తీసుకు రావటానికి పాపం అతడి అంతరాత్మ ఒప్పుకోవటం లేదు.

కాని చివరకు అన్న, వదినల బలవంతం వల్ల, తల్లి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించటంవల్ల శేఖర్ భార్యను కాపురానికి తీసుకరాక తప్పలేదు. తన తండ్రి చనిపోతూ ఆయన చెల్లెలి కూతుర్ని తనకు చిన్నప్పుడే కట్టబెట్టినందుకు, చనిపోయిన తండ్రిపై విపరీతమైన కోపంవచ్చింది శేఖర్ కు.

పల్లెటూరిలో శోభనం ఏర్పాటు చేసారు. నల్లటి సీత పాలగ్లాసుతో ముందు నిల్చున్నది. ఆ పాలు ఎంత తెల్లగా వున్నవో సీత అంత నల్లగా ఉంది.

"బావా, పాలు తీసుకో" సిగ్గుతో అంది సీత. "నీ బతుక్కితోడు సిగ్గుకూడానా?" పాలగ్లాసును విసిరి అవతల పారేశాడు శేఖర్.

"బావా, నేను చేసిన తప్పేమిటి? నల్లగా పుట్టటమేనా? నీ పాదాల దగ్గర కొంచెం చోటివ్వు బావా?"

"ఇంకా నయం, నెత్తిమీద పెట్టుకుని ఊరేగించమన్నావు కాదు. నోరు మూసుకుని ఆ చాపమీద తగలడు" అంటూ తాను పందిరి మంచంమీద పడుకొని హాయిగా నిద్రపోయాడు శేఖర్.

సూర్యునికంటే సూర్యుని కాంతివల్ల

ఆ సీతనే కావాలని ఏదో ఒక వంక బెట్టి అవమానిస్తోంది. నిజమే! ప్రాయాన్ని గౌరవించే జ్ఞానం పురుషుల కున్నంత స్త్రీల కుండదు ముప్పయ్ ఏళ్ళ వయసు గల యువకుడు ఇరవై ఏళ్ళ వయసులో వున్న మరో యువకుడిని గౌరవించ గలడు. కాని స్త్రీలలో అది అరుదు.

"శేఖర్, నీవు చేసే పని ఏమైనా బాగుందా? సభ్యలోకం దీన్ని హర్షిస్తుందా? తాళి గట్టిన భార్యను...."

"అవు అన్నయ్యా! ఎవరు భార్య? ఏది పెళ్ళి? రెండు హృదయాలు కలిసిన తర్వాత ఎన్ని మంత్రాలు చదివితేనేం? ఏ భాషలో చదివితేనేం? ఏ పురోహితుడు చదివితేనేం? రాధే నాకు నిజమైన భార్య."

శేఖర్ చెంప పగిలిపోయింది. ఎన్నడూ చెయ్యి వేసి ఎరగని అన్న ఈ రోజు అతడి పై చెయ్యి చేసుకున్నాడు. దాంతో అతడి అహం దెబ్బతింది. ఆ రాత్రికే పెద్ద పెట్టున జ్వరం వచ్చింది.

జ్వరంలోనే శేఖర్ ఆలోచింప సాగాడు. నిజమే! రాధను ఆదరిస్తూ, ఆమెను ఇంటికి చేర్చిన భార్య సీతను అవమానిస్తున్నానను కున్నాడు.

తాగటానికి అలవాటు పడ్డ శేఖర్ కు జ్వరంలో కూడా బ్రాందీ సీసాయే కన పిస్తోంది. సీత సహనం సరిగ్గా బ్రాందీ సీసా లాంటిదే! పగిలిన బ్రాందీ సీసా ఎంతో కాలంగా బ్రాందీని కడుపులో దాచుకుంటూ పడి నిముషాల క్రితం వరకూ దాని బరువు మోసింది. బ్రాందీని మోసిందేగాని, దాని లోని మత్తును, నిషాను సీసా అనుభవించ లేక పోయింది. దానిలో ఉన్నదంతా త్రాగేసి అది అందించిన మనుషులే మత్తెక్కి, పట్టు తెలియక ఖాళీసీసాను నేల మీద పారే స్తాడు మనిషి. కాని కళ్ళు మూసుకుని దాని మీద నుంచి నడిస్తే తప్పకుండా ఆ పగిలిన సీసా కాటు వేస్తుంది. సీత కూడా అలాగే సహనాన్ని కోల్పోతుందేమో!

కాని సీత సహనాన్ని కోల్పోలేదు. నాలుగు రోజులు జ్వరం మండిపోయి శేఖర్ కు మశూచి పోకింది. ఆమె అతడి ప్రక్కనే ఇరవై నాలుగు గంటలూ కూర్చుని సేవ చేస్తోంది. అతడికి మశూచి పోసిందని తెలియగానే రాధ ఆగదికి రావటం మానే సింది.

శేఖర్ కు సీళ్ళుపోసారు. ఇప్పుడతని ముఖంనిండా గుంటలు. అందమైన తన ముఖం స్ఫోటకంవల్ల వికృతంగా మారింది.

"రాధా, ఎక్కడున్నావ్?" పిలిచాడు శేఖర్.

"శేఖర్. నేను వెళ్ళిపోతున్నాను. నీ ముఖం చూస్తేనే నాకసహ్యం వేస్తోంది."

"రాధా, ఏమిటి నీవనేది?"

"ఉన్నమాట నీ అందం పోయింది. నేను వెళ్తున్నాను." అతని జవాబుకోసం ఎదురు చూడకుండానే రాధ సామానుతో సహా ఆ ఇంట్లోంచి వెళ్ళిపోయింది.

"సీతా, నా ముఖం అసహ్యంగా ఉంది కదూ?" బాధతో అన్నాడు శేఖర్.

"లేదండీ. నేను ప్రేమించేది మీ హృదయ సౌందర్యాన్ని. మీరే నా సర్వస్వం' మాటల్లో మల్లెలు పూయించింది నల్లపిల్ల సీత. "నన్ను క్షమిస్తావా సీతా." అంటూ భార్యను తొలి సారిగా కౌగలించుకున్నాడు శేఖర్.

